సంపూర్ణ ఆరోగ్యం పొందండి

కరమైన జబ్బు హీనతలు ప్రత్యేక గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పైండ్సు, ఎయిడ్సు— పైండ్సు తర్వాత సంప్రదించండి డా॥ రాయ్ గుప్త లోగముల నివారణ నిపుణులు. గాంధీ నగరం విజయవాడ— 3 ఫోన్ : 74658
సంప్రతింపు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు
(ఆదివారముకూడా అనుపత్రి పనిచేయును)

ఉదయం •••
304428
విజయవాడ
శనివారం
2-3-74
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 223
పుటలు : 4
వెల : 18 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండితులు
డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు.17

నిత్యావసర వస్తువుల కొరతవల్ల అలజడులు చెలరేగే ప్రమాదం: అటువంటి పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ల సభలో గవర్నర్ హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1 : నిత్యావసర వస్తువుల కొరత పెరుగుతున్న ధరలు, ప్రజలలో అసమ్మతి అలజడులకు దారితీస్తాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అటువంటి పరిస్థితిని నిరోధించడానికి ఎప్పటికప్పుడు నివారణోపాయాలు ఆలోచిస్తూ అప్రమత్తంగా వ్యవహరించమని గవర్నర్ శ్రీ ఇందూభాయ్ దేశాయ్ నేటి ఉదయం జిల్లా కలెక్టర్లను హెచ్చరించారు.

ఇక్కడ జుబ్లీహాలులో జిల్లా కలెక్టర్లు మూడురోజుల సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తూ వచ్చే మాసాలలో అతి ముఖ్యమైన ఈ విషయంపై కలెక్టర్లు వ్యక్తిగతమైన శ్రద్ధనుపొందవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

ఈ సంవత్సర రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపోలే ఉత్పత్తికి ముఖ్యంగా ధాన్యోత్పత్తికి అనుకూలంగా ఉన్నందుకు గవర్నరు సంతృప్తి వెలిబుచ్చారు.

ఈ సంవత్సరం జరిగిన అధిక దాన్యోత్పత్తిని అవకాశంగా తీసుకుని సకాలంలో నిర్ణీత ధాన్యసేకరణ లక్ష్యాన్ని సాధించి నిలువచేయాలని ఆయన కలెక్టర్లనుద్దేశించారు. ఆపరిమితంగా ధరలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో తిండిగింజల నిలువల ప్రాముఖ్యత ఎంత ఉన్నదో తాను గుర్తు చేయవలసిన అవసరంలేదని భావిస్తున్నానని గవర్నరు అన్నారు.

సాధారణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితి బాగానే ఉన్నా అక్కడక్కడా ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం వంటి జిల్లాలలో కొని ప్రాంతాలు తీవ్రవాతంతో బాధపడుతున్నందుకు గవర్నరు విచారం తెలిపారు. ప్రభుత్వ ఉపశమన కార్యక్రమాలు లోగడ వలెనే కలెక్టర్లు దీక్షతో శ్రద్ధగా అమలు చేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సభకు అధ్యక్షత వహించారు.

రెండు సంవత్సరాల తరువాత ఈ కలెక్టర్లు సమావేశం జరుగుతున్న విషయాన్ని గవర్నరు ప్రస్తావిస్తూ ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో వచ్చిన పరిణామాలను సమీక్షించారు. ఎన్ని ఒడుదుడుకులు ఏర్పడినా కలెక్టర్లు సమానంగా సమర్థతతో పరిస్థితిని ఎదుర్కొంటూ పరిపాలన సాగించినందుకు వీరిని ఆయన అభినందించారు.

రాష్ట్ర ఆర్థిక యిబ్బందులను గమనించి బిడ్డలు తదితరమైన జబరులు పనూళ్లు విషయంలో కలెక్టర్లు మునుపటికంటె ఎక్కువ శ్రద్ధ చూపాలని గవర్నరు ఉద్బోధించారు. వచ్చేమాసాలలోనికబడిన ప్రాంతాల పర్యాల శ్రీ ఫలితం లభిస్తుందనే ఎక్కువగా కలెక్టర్లు దృష్టి వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. అధికారులు ప్రజలతో కలసిపోయి వారి సాధకబాధకాలు తెలుసుకొంటూ వ్యవహరించే నూతన దృక్పథం అలవడాలని గవర్నరు పునరుద్ఘాటిస్తూ అటువంటి దృక్పథంతోబాటు పరిపాలనలో జాప్యాలు తొలగించాలనే కృతనిశ్చయంతో కలెక్టర్లు పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజలు చూపే విశ్వాసం బలపడుతుందని శ్రీ దేశాయ్ అన్నారు.

పరపతి విస్తరణ: చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1 : బడ్జెటు సమావేశాలలో పరపతి విస్తరణ సదుపాయాలు పెద్ద, గుత్తాధిపత్య వ్యాపార సంస్థలకు అధికంగా లభించాయన్న శ్రీ సి. కె. చంద్రప్పన్ ఆరోపణను ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఖండించారు.

1973 ఆఖరి మూడు సంవత్సరాల కాలంలో 626 కోట్ల రూపాయల మేరకు పరపతి సదుపాయం అందజేయబడినదని ఇందులో 69 శాతం ఆహార ధాన్యాల సేకరణకు సహా ప్రభుత్వరంగానికి లభించినదని శ్రీ చవాన్ చెప్పారు.

ఆహార ధాన్యాల సేకరణకు 78 కోట్ల రూపాయలు ఎరువులకు 100 కోట్ల రూపాయలు, ప్రభుత్వరంగానికి 109 కోట్ల రూపాయలు, కీలక పరిశ్రమల రంగానికి 145 కోట్ల రూపాయలు పెద్ద చిన్న వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు సహా ప్రైవేట్ రంగానికి 194 కోట్ల రూపాయలు పరపతి సహాయం చేయబడినదని ఆయన వివరించారు.

శ్రీ హెచ్.సి.జైన్ (ప్రభుత్వ ఆర్థిక మంత్రి జవాబిస్తూ పరపతిపై ఆంక్షలు విధించినప్పుడు ఆరంభంలో కొంత ఆందోళన వ్యక్తమయినదని, అయితే రిజర్వుబ్యాంకు పరిస్థితిని బాగా కనిపెడుతూనే ఉన్నదనిఅన్నారు.

యు. పి. లో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ స్థానాలు లభ్యం: ప్రకటించిన 421 లో 213 కైవసం: ప్రతిపక్షాలకు 208

లక్నో, మార్చి 1 : 425 స్థానాలుగల ఉత్తరప్రదేశ్ శాసనసభలో కాంగ్రెసుపార్టీ పూర్తి మెజారిటీ స్థానాలు సంపాదించింది.

ఇంతవరకు ప్రకటించిన 421 స్థానాల ఫలితాలలోను కాంగ్రెసుకు 213 సీట్లు లభించాయి. బి. కె. డి. 105, జనసంఘం 61, సంస్థాకాంగ్రెసు 10, సోషలిస్టు 5, సి. పి. ఐ. 16, మార్క్సిస్టు 2, స్వతంత్ర 1, ఇండిపెండెంట్లకు, ఇతరులకు 8 సీట్లు లభించాయి.

1962 సాధారణ ఎన్నికల తర్వాత ఉత్తరప్రదేశ్ శాసన సభలో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ సీట్లు రావడం ఇదే ప్రథమం.

ఈసారి ఎన్నికలలో నేటి మధ్యాహ్నం వరకు ప్రకటించిన 421 స్థానాల ఫలితాలలో కాంగ్రెసుకు 213 రాగా, ప్రతిపక్షాలన్నింటికీ కలిపి 208 సీట్లు వచ్చాయి.

నేడు మరి మూడు నియోజకవర్గాల ఫలితాలు ప్రకటించబడవలసి వున్నది.

1962 సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు బలంతగ్గిపోయి 249 స్థానాలు లభించాయి.

సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. బి. గుప్తాకు 2068 వోట్లు మాత్రమే లభించాయి. కాంగ్రెసు అభ్యర్థికి 25242 వోట్లు వచ్చాయి.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో మాజీ సహాయ మంత్రి శ్రీ భట్నాగర్ బి. కె. డి. అభ్యర్థిపై 10 వేల వోట్లమెజారిటితో గెలిచారు.

బి. కె. డి. శాసన సభా పార్టీ ప్రధాన నేత శ్రీ చరణ్ సింగ్ ప్రశాంతనాథ్ చౌధురి బాలియా స్థానంలో కాంగ్రెసు అభ్యర్థిపై పోటీ పోయారు.

యు. పి. ఎన్నికలు

మొత్తంస్థానాలు	425
ప్రకటించిన స్థానాలు	421
కాంగ్రెసు	213
బి. కె. డి.	105
జనసంఘం	61
సంస్థాకాంగ్రెసు	10
సి. పి. ఐ.	16
సోషలిస్టు	5
మార్క్సిస్టు	2
స్వతంత్ర	5
ఇండిపెండెంట్లు, ఇతరులు	8

బ్రిటిష్ ఎన్నికలలో లేబర్ పార్టీ ఆధిక్యత: లెక్కబెట్టిన 528 సీట్లలో 274 లభ్యం

లండన్, మార్చి 1 : బ్రిటిష్ సార్వత్రిక ఎన్నికలలో ఇంతవరకు వోట్లు లెక్కించబడిన 528 స్థానాలలో లేబర్‌పార్టీ 274 స్థానాలు గెలుచుకుని పుంజుకుంటున్నది.

కన్సర్వేటివ్ పార్టీకి ఇంతవరకు 241 స్థానాలు లభించాయి. లిబరల్సు, తదితరులు మరో 13 స్థానాలు గెలుచుకున్నారు. కామన్స్ సభలో మొత్తం స్థానాల సంఖ్య 635 కాగా, ఇంకా 107 స్థానాల బాలట్ పత్రాలను లెక్కించవలసి ఉన్నది.

ప్రధానమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్‌కు అధికారమార్పిడి తప్పదని పలువురు జోస్యం చెబుతున్నారు.

ఎన్నిక ఫలితాలు రావడం మొదలుపెట్టిన తరువాత శ్రీ హీత్ గంభీరంగా కనిపించారు. కన్సర్వేటివ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటైన ఒక పార్టీలో పాల్గొనే బదులు ఆయన విరమించుకుని అయన 10 డౌనింగ్ స్ట్రీట్‌లోని తమ కార్యాలయంలోనే ఉండిపోయారు.

లేబర్‌పార్టీ నాయకుడు శ్రీహెరాల్డ్ విల్సన్ కూడా జాగ్రత్తతో కూడిన వైఖరి అనుసరిస్తున్నారు. అయితే ప్రధాన సలహాదారులలో ఒకరు, మాజీరక్షణమంత్రి అయిన డెనిస్ హీలే మాత్రం తమ పార్టీ అధికారంలోకి రాగలదన్న దృఢవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కొత్త పార్లమెంటులో లేబర్ పార్టీకి కన్సర్వేటివ్‌ల కంటా 51 స్థానాల మెజారిటి తిరిగి ఎన్నికయ్యారు.

ఒరిస్సాలో సిపిఐ మద్దతుతో కాంగ్రెసు ప్రభుత్వం: నందినీ శతపథి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 1 : ఒరిస్సాలో కాంగ్రెసు, సి. పి. ఐ. కూటమి పూర్తి మెజారిటీ స్థానాలు సంపాదించింది. మొత్తం సీట్లు : 147, ఇంతవరకు 145 స్థానాల ఫలితాలు ప్రకటించారు.

కాంగ్రెసుకు 69 సీట్లు లభించాయి. సి. పి. ఐ.కి ఏడు సీట్లు లభించాయి. మిగతా పార్టీల బలం క్రింది విధంగా ఉన్నది.

ఉత్కళకాంగ్రెసు : 32, స్వతంత్ర : 21, మార్క్సిస్టు : 3, ఎస్. ఎస్. పి. 2, ఎస్. పి. ఎ. : 2, జనకాంగ్రెసు : 1, ఇండిపెండెంట్లు : 8.

ఒక నియోజక వర్గంలో ఎన్నిక నిలిపివేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఏర్పాటు

వచ్చే సోమవారం నాటికి ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు కాగలదని పి. సి. సి. అధ్యక్షురాలు శ్రీమతి నందినీ శతపథి నేడిక్కడ విలేఖరులతో చెప్పారు. కాంగ్రెసుమంత్రి వర్గాన్ని సి. పి. ఐ. బలపరుస్తుందని కూడా ఆమె ప్రకటించారు.

నేటి ఉదయం తాను గవర్నరు శ్రీ బి. డి. జట్టిని కలుసుకుని రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలస్థితిలో తమ పార్టీ కలదని చెప్పామని అన్నారు.

నాయకుని ఎన్నిక కంటె కాంగ్రెసుకోత్త శాసనసభ పార్టీని శనివారం సాయంత్రం చేస్తున్నామని ఆమె చెప్పారు.

తాను పెలిపోస్‌లో ప్రధాన మంత్రితో మాట్లాడానని ఒక పి. టి. సి. పి. ప్రతినిధిని కాంగ్రెసు శాసన సభా పార్టీ సమావేశానికి పంపాలని కోరానని శ్రీమతి శతపథి చెప్పారు.

పార్టీ నాయకత్వానికి మీరు పోటీ పెడ్తున్నారా అని అడుగగా, పార్టీయే నాయకుని ఎన్నుకుంటుందని ఆమె సమాధానం చెప్పారు.

175 గ్రామాలకు మంచినీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1 : 175 పంచాయితీలకు రక్షిత మంచినీటి సరఫరా ఏర్పరచే ఒలోక పథకమును రాష్ట్రప్రభుత్వము మంజూరు చేసింది. త్వరలో పథకం అమలుపరుస్తారు. పంచాయితీరాజ్య కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఈ విషయం పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇందు నిమిత్తము జీవిత భీమా సంస్థ లరు కోట్ల రూపాయల ఋణం ఇస్తున్నది. రాష్ట్రప్రభుత్వము ఈ సంవత్సరం మూడు కోట్ల రూపాయలు కేటాయించింది. 1975 నాటికి పథకం పూర్తి కాగలదని భావిస్తున్నాము. మిగిలిన మూడు కోట్ల వచ్చే సంవత్సరం ఖర్చు పెడతారు.

ప్రభుత్వం యివ్వదానికి అంగీకరించిన ఆరు కోట్ల రూపాయలు పంచాయితీలు యివ్వవలసి ఉంది. దానిని తదుపరి భాగాలో సర్దుబాటు చేస్తారు.

పథకం అమలుకు పంచాయితీరాజ్య చీఫ్ ఇంజినీరు కింద ప్రత్యేక డివిజను ఏర్పాటు చేశారన్నారు.

———:o:———

న్యూఢిల్లీ, మార్చి 1 : గుజరాత్ నవ నిర్మాణకు మరొక సలహాదారును నియమించినట్లు నేడిక్కడ ప్రకటించారు. ఆ సలహాదారుని పేరు శ్రీ కె. టి. సతారావాలా (రిటైర్డ్ ఐ. ఏ. ఎస్. అధికారి).

సామాజిక పరిస్థితులకు అనుగుణంగా

పాలనావ్యవస్థలో మార్పులు: ముఖ్యమంత్రి ఉద్ఘాటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1 : శతాబ్దాల విదేశ పాలనతో సస్సహాయస్థితిలో ఈనాడు చిక్కుకొని ఉన్న ప్రజలను అదనావస్థనుండి తప్పించి, బ్రిటిష్‌వారు వదలివెళ్లిన పాత కాలపు పరిపాలనా విధానంలో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సమూలమైన మార్పులు తేవాలని, జాప్యాలకు అతీతంగా పరిపాలన కొనసాగేటట్లు ఈ విధానాన్ని పూర్తి క్రమీకరించేమార్గాలు త్వరగా కనుగొనమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ప్రభుత్వ అధికారులను కోరారు.

తమ అవసరాలను అర్థం చేసుకొని, సకాలంలో వాటిని తీర్చే ప్రభుత్వం తమకు లభ్యమవుతే విశ్వాసం ప్రజలలో కలుగజేయవలసిన అవసరం ఈనాడు ఎంతయినా ఉందని ఆయన పలుమార్లు పక్కాణించారు.

జుబ్లీహాలులో జిల్లా కలెక్టర్ల మూడు రోజుల సమావేశాల ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వంలో ముఖ్యంగా రెవిన్యూ శాఖపైన చాల రకాల విమర్శ ప్రజలలో ఉన్నదని ఆయన చెప్పారు. ఏ మినహా గ్రామ ప్రజలనుండి వచ్చిన సంవత్సరాల తరబడి పరిష్కారం జరుగక కాగితాలు క్రిందికి మీదకు తిరుగడంతోటే సరిపోతూ వుంటున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఆయన బంజరు భూములు పంపకాన్ని గురించి ప్రస్తావిస్తూ పట్టాలు యిచ్చి చాలకాలము అయినా భూములు స్వాధీనం చేయకపోవడం శోచనీయమైన విషయమని ఆయన పేర్కొన్నారు. బదులుంటి ప్రభుత్వ భూసంస్కరణలు తేగలదని ప్రజలు ఎలా నమ్ముతారని కలెక్టర్లను అడుగుతూ ఈ విధంగా జరిగితే పరిపాలన పేదలకు సంతోషకరం కాదని అభిప్రాయం కుదిరితే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం చెదిరి ఏ ఉద్యమసమయాలనా ఎదురుకొనదని శ్రీ వెంగళరావు ప్రశ్నించారు.

విద్య సంబంధమైన నిబంధనలనేవి న్యాయాన్ని పోగొట్టుటంకోసం సమసమాజం కోసం చేసుకుంటూ ఉంటాము. అవి దయ నందిన సాలలో అటుంకంకాకూడదు. అవలోకం అయితే వాటిని ఎంతవరకు మార్చుకో వచ్చునో ఆలోచించుకుంటూ ఉండాలి. మన ఆంతిమ లక్ష్యం ప్రజలకు ఏ ఫలితాలయినా త్వరగా అందించడమే. ఈవిషయాన్ని మీరు విస్మరిస్తే పరిపాలనసాగదు. అని ముఖ్యమంత్రి చెప్పారు.

గ్రామీణ పంచాయతీ సంబంధించి తిన్నగా ఉండే సమస్యలను కూడా పరిష్కరించరు. కొందరు గ్రామాధికారులు జరిపేఅక్రమాలు అంతా ఇంతా కాదు. వారు ఇంకా పాతకాలపు రికార్డులను అలాగే ఉండనిస్తూ ఉంటారు. మార్పులు వారికి యిష్టంలేదు. అటువంటి సందర్భంలో అజ్ఞాయిషీ అధికారులుగా ఉన్న రెవిన్యూ అధికారులు విధిగా పెడుతూ ఉండాలి.

అధికారులు అంటే అధికారులు ఏదో దృష్టితోచూస్తూఉంటారు. మనం అంత ఒక కుటుంబం. తేలాలు పనికిరావు. మంత్రులు అధికారులు కలసి మెలసి పనిచేస్తేనే ప్రభుత్వం నడిచేది. అప్పుడే చెప్పేమాటలు ఆచరణలో నడుస్తుందని ప్రజలు నమ్ముతారు.

బహుగుణ మంత్రివర్గం రాజీనామా

లక్నో, మార్చి 1 : ముఖ్యమంత్రి శ్రీ హెచ్.ఎన్. బహుగుణ నేడు రాష్ట్ర గవర్నరు శ్రీ అక్బర్‌అలీఖాన్‌కు తన మంత్రివర్గం రాజీనామాను అందజేశారు.

రాష్ట్రంలో ఎన్నికలు పూర్తి కావడంతో లాంఛనప్రాయమైన ఈ రాజీనామా జరిగింది. కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు అధికారంలో ఉండవలసినదిగా గవర్నరు ముఖ్యమంత్రిని కోరారు.

'నడిస్తే నడవచ్చు కానీ బొగ్గు లేక రైళ్లే ఆపేస్తుంటేనూ యీహ కార్లకెక్కడి మాట !'

(మిగతా 2 వ పేజీలో)

అధిష్ఠానవర్గాన్ని ధిక్కరించి శాసనసభ్యత్వానికి చిమన్‌భాయ్ రాజీనామా : కాంగ్రెస్‌నుంచిబహిష్కరణ

న్యూఢిల్లీ, మార్చి 1 : గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను పార్టీవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు కాంగ్రెస్‌నుంచి పార్టీనుంచి బహిష్కరించినట్లు నేడిక్కడ తెలియజేయబడింది.

శ్రీ చిమన్‌భాయ్ పటేల్ కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశాన్ని ధిక్కరించి చేసు తమ శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు.

శాసన సభ్యత్వానికి చిమన్‌భాయ్ రాజీనామా

అహ్మదాబాద్, మార్చి 1 : గుజరాతి మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్, కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకత్వం నుంచి వైదొలగవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గం యిచ్చిన సలహాకు కట్టుబడి ఉండడానికి బదులుగా శాసన సభ్యత్వానికి తమ రాజీనామా యిచ్చారు.

శ్రీ పటేల్ తన రాజీనామా పత్రాన్ని నేటి ఉదయం సభాపతి శ్రీ ఆర్. టి. ల్యూవాకు సమర్పించారు. ఆ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ రద్దుకు మార్గాన్ని సుగమంచేయడం కోసం తనకు తానుగానే శాసన సభ్యత్వానికి రాజీనామా చేశానని చెప్పారు.

గుజరాతి ప్రజల కోర్కెలు, అభిప్రాయాల దృష్ట్యాను, రాష్ట్రంలో శాంతి భద్రతలను పునరుద్ధరించడం దృష్ట్యాను శాసన సభను సత్వరమే రద్దు చేయడం అనివార్యమని తాను అభిప్రాయ పడుతున్నానన్నారు.

శ్రీ పటేల్ గుజరాత్ కాంగ్రెసు శాసన సభా పక్షం నాయకునిగా గత జూలైలో ఎన్నుకో బడ్డారు. జనవరి 9వ తేదీన ఆయన తన మంత్రి వర్గం రాజీనామాను గవర్నర్‌కు సమర్పించారు. శాసన సభ్యత్వానికి యిప్పుడు రాజీనామా చేయడం వల్ల పార్టీ నాయకత్వం నుంచి వైదొలగే సమస్యే ఉత్పన్నం కాదని అయిన అన్నారు. శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం అధిష్ఠాన వర్గాన్ని ధిక్కరించడమని తాను అనుకోవడం లేదన్నారు. శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలన్న తన నిర్ణయాన్ని గురించి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మకు కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలేకు తెలియ పరిచానన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొని ఉన్న వాతావరణంలో శాసన సభను రద్దు చేయడానికి సుముఖంగాలేని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఏదయినా క్రమశిక్షణ చర్యను తీసుకున్నట్లయితే ఆ చర్య నేరక ఎలాగు పరిణామాలను ఎదుర్కొనడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని విలేఖరులు ప్రశ్నించగా క్రమశిక్షణ చర్యకు గురి కాగల పనిని తాను చేయలేదని ఆయన సమాధానమిచ్చారు.

మీ అనుయాయులు కూడా శాసన సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నారా అని అడుగగా తాను ఎవర్ని బలవంతం చేయడం లేదని, ఎవరి యిష్టం వారిదేనని వారు నడుచుకుంటారని శ్రీ పటేల్ చెప్పారు.

ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యక్తుల నడుచుకో వలసిన పరిస్థితులు తటస్థిస్తాయని ఆత్మప్రేరణవల్లనే తాను శాసన సభ్యత్వానికి రాజీనామా చేశానని ఆయన అన్నారు.

రాజీనామాకు చిమన్‌భాయ్ అనుచరుల నిర్ణయం

అహ్మదాబాద్, మార్చి 1 : శాసనసభ్యత్వానికి శ్రీ చిమన్‌భాయ్ రాజీనామా చేసిన వెంటనే ముగ్గురు మాజీ మంత్రులు ఒక మాజీ పార్లమెంటరీ కార్యదర్శి సహా 13 మంది కాంగ్రెసు శాసనసభ్యులు (చిమన్‌భాయ్ అనుయాయులు) శాసనసభ్యత్వానికి తమ రాజీనామాలు సమర్పించడానికి గాంధీనగర్‌లోని శాసనసభ కార్యాలయానికివెళ్లారు.

అహ్మదాబాద్‌లో సివిల్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న సభాపతి శ్రీఆర్. టి. ల్యూవాను కలుసుకో వలసిందిగా అధికారులుసలహాయిచ్చారు.

జంఖలదిన్నెలో దంపతుల హత్య

కర్నూలు, మార్చి 1 : నిన్నటి తెల్లవారుజామున అళగడ్డతలూకా జంఖలదిన్నెగ్రామంలో నంద్యాల లక్ష్మీరెడ్డి, అయన భార్య వెంకటమ్మ వారి ఇంటి పరండాలో నిద్రిస్తుండగా హత్యగావింపబడినారు. విలువగలవస్తువులుగల బీరువాతెరిచిఉన్నట్లు పోలీసు వర్తమానం తెలియ జేస్తున్నది. హైదరాబాద్‌నుంచి పోలీసు ఖునికలకు సంబంధించిన వర్తమానం పంపారు. వాటినిఅ గ్రామం పంపారు. ఆదివారం పోలీసు సూపరింటెండెంటు హుటాహుటిని అక్కడకు వెళ్ళారు. (స్వ.వి.)

శ్రీ అల్లు రామలింగయ్య గారి కివే మా శుభాకాంక్షలు

అంగికాభినయం - సాత్వికాభినయం తులాభారంలో సమంగా తూచి నటించగల
శ్రీ అల్లు రామలింగయ్యగారికి
సన్మానం జరిగిన సందర్భంలో మాహృదయపూర్వక శుభాకాంక్షలు
చలం సమర్పించు—రమణ చిత్ర
తులాభారం యూనిట్

శ్రీ అల్లు రామలింగయ్యగారి
నటజీవితం మూడు పువ్వులూ ఆరు కాయలై 'పండంటి సంసారం'లా వర్ధిల్లాలని సన్మానోత్సవ శుభ సందర్భంలో కోరుకుంటున్నాం.
మీ నందినీ యూనిట్

ద్విశత చిత్ర నటుడు
శ్రీ అల్లు రామలింగయ్యకు
భాగ్యనగరంలో మార్చి 1 వ తేదీన జరిగిన సన్మానోత్సవాన్ని పరోక్షంలో పాలు పంచుకున్న 'రాధమ్మ పెళ్లి' పెద్దలూ, పిన్నలూ మన అనుకునే అందరూ
లక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్

మా అల్లు రామలింగయ్యగారికి
మన రాజధానీనగరంలో జరిగిన సన్మాన సందర్భంలో వారి నటజీవితం ఎప్పుడూ 'కొత్తకాపురం'లా తియ్యగా ఉండాలని కోరుకుంటున్నాము
ప్రసన్న లక్ష్మీ ప్రొడక్షన్స్

ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు
శ్రీ అల్లు రామలింగయ్యగారికి
ఆంధ్రుల రాజధానీనగరం 'భాగ్యనగరం'లో జరిగిన సన్మాన సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ వాణీ కంబైన్స్

రెండువందల చిత్రాలకు మించి ఆంధ్ర ప్రేక్షకులను నవ్వించిన
శ్రీ అల్లు రామలింగయ్యగారికి
హైదరాబాదులో జరిగిన ఘన సన్మాన సందర్భంలో
మా శుభాకాంక్షలు
రాఘవ
ప్రతాప్ ఆర్ట్సు ప్రొడక్షన్స్

మా భాగ్యనగరంలో సన్మానం పొందిన ద్విశతాధిక చిత్రనటుడు
శ్రీ అల్లు రామలింగయ్యగారికి
హృదయపూర్వకమైన శుభాకాంక్షలు కోరుతోంది.
మా సౌభాగ్యవతి
భవానీ ఆర్టు ప్రొడక్షన్స్

తను నవ్వకుండా ప్రేక్షకులను నవ్వించే ద్విశతాధిక చిత్రనటులు
శ్రీ అల్లు రామలింగయ్యగారికి
భాగ్యనగరంలో జరిగిన సన్మాన సందర్భంలో
మా శుభాకాంక్షలు
అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణ. శు. అష్టమి: 1974వ సం. మార్చి 2: శనివారం శని: శు. అష్టమి: ఉ. 10.44, లోపాటి: ఉ. 10.01, వర్జ్యం: ప. 3.20 మొదలు 4.51 వరకు.

1974వ సం. మార్చి 3 ఆదివారం. ఆది: శు. నవమి: ఉ. 8.46, దశమి: తె. 6.25, మృగశిర: ఉ. 8.16, వర్జ్యం: సా. 4.36 వెంబలు 6.06 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొసరించిన
సరవర యిస్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్ (మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణ శు. అష్టమి: శనివారం

కేంద్ర బడ్జెట్టు

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ సమర్పించిన బడ్జెట్టు ప్రతిపాదనలు వాణిజ్య రంగం ప్రతినిధులు చాలా మందికి మొత్తం మీద బాగానే ఉన్నాయని వారు చేసిన ప్రకటనలని బట్టి ఊహించాలి. ఆదాయం పన్ను అధికం కాక పోవటం పెద్ద ఆదాయాలు ఉన్న వారికి తెరిపి వచ్చినట్లు కనిపించ వచ్చు. అంత అధికమయిన ఆదాయాలు లేని వారికి కూడా తెరిపి ఇచ్చే అంశాలు కొన్ని బడ్జెట్టు ప్రతిపాదనలలో లేక పోలేదు. గ్రాట్యుటీ విషయంలో కొంత ఉదారంగా ఉండటానికి ప్రభుత్వం వారు నిర్ణయించుకున్నారన వచ్చు. నేరుగా వేసే పన్నులు బాగా పడు తాయని ఎదురు చూసిన వారికి పెట్టటం కష్టం.

పరోక్షపన్నుల హెచ్చింపువల్ల ద్రవ్యోల్బణం పెరుగుదల

—ప్రతిపక్షాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 1: బడ్జెట్‌లో ప్రతిపాదించిన పరోక్షపు పన్నులు చాలా హెచ్చుగా ఉన్నందున ద్రవ్యోల్బణం మరింత తీవ్ర రూపం దాల్చగలదని పార్లమెంటులోని ప్రతిపక్షాల ప్రతినిధులు అందోళన వ్యక్తపరిచారు.

బడ్జెట్‌పై వ్యాఖ్యానాలు చేసిన వారిలో మార్క్సిస్ట్ పార్టీ మొదలుకొని స్వతంత్ర పార్టీకి చెందినవారి వరకు ఉన్నారు.

ఆదాయం పన్ను తగ్గింపు ప్రతిపాదనల పట్ల కొందరు సభ్యులు హర్షం తెలిపారు.

తంతి, తపాలా చార్జీలను పెంచినందుకు అనేకమంది సభ్యులు విమర్శించారు.

బడ్జెట్ ప్రతిపాదనల పట్ల అధికార కాంగ్రెసు సభ్యులు సంతృప్తి ప్రకటించారు.

లోక్‌సభలో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ కార్గిల్‌లోజరుగుతున్న భారతబంధ్ రూపంలో బడ్జెట్‌పై ప్రజల అభిప్రాయం తెలియగలదని హెచ్చరించారు. ఈ బడ్జెట్ పేదవారినే కాక, మధ్య తరగతివారిని కూడా నాశనంచేయ గలదన్నారు.

బడ్జెట్‌వల్ల ద్రవ్యోల్బణం పెరగగలదని హెచ్చరించిన ప్రతిపక్ష నాయకులలో శ్రీయుతులు శ్రీ ఎస్. ఎం. జోషి (సి. పి. ఐ.)' డి. ఎ. డేవ్ (స్వతంత్ర), జగన్నాథరావు జోషి, (వజ. సం), ఎస్. ఎన్. మిశ్రా (సంస్థా కాంగ్రెసు), పీలూ మోదీ (స్వతంత్ర), సురేంద్ర పాండే (ఆర్ఎస్‌పి), సుశీలా రోహటగి (ముస్లిం లీగ్) ప్రభృతులు ఉన్నారు.

అయితే లోక్‌సభ సభ్యులయిన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ వ్యాఖ్యానిస్తూ అతిక్లిష్ట ఆర్థిక పరిస్థితులలో రూపొందిన వాస్తవిక దృష్టితో కూడిన బడ్జెట్ అని చెప్పారు.

బడ్జెట్ ప్రతిపాదనలు: వాణిజ్యవర్గాల హర్షం

బొంబాయి, మార్చి 1: బడ్జెట్ ప్రతిపాదనలపై ముఖ్యంగా కంపెనీలపై అభివృద్ధి రిబేట్ కొనసాగింపువల్లను, వ్యక్తిగతంగా పన్నులు చెల్లించేవారికి ఇచ్చిన రాయితీల వల్లను బొంబాయిలోని పారిశ్రామిక, వాణిజ్యవర్గాలవారు హర్షం వ్యక్తం చేశారు.

భారత ఎగుమతి సంస్థల సమాఖ్య ఆధ్య

74 — 75 లో రు. 390 కోట్ల అదనపు వనరుల సేకరణ

న్యూఢిల్లీ, మార్చి 1: 74—75లో సాధారణ, రైల్వే బడ్జెట్‌లలో రు. 390 కోట్ల అదనపు లాభమును సమీకరించడానికి తలపెట్టారు. దీనిలో తంతి, తపాలా రేట్ల పరణ కూడా ఉంది.

అంటే అయిదవ ప్రణాళికలోని మొదటి సంవత్సరంలో జరిగిన కృషివల్ల ప్రణాళికా కాలంలో రు. 2000 కోట్ల అదనపు వనరులను సమీకరిస్తారు. అంటే ప్రణాళికలో కేంద్రానికి నిర్ణయించిన రు. 4300 కోట్లలోను సుమారు 40 శాతం వనరులను చేకూర్చినట్లు కాగలదు.

బడ్జెట్‌లో రూపాయికి పైస వంతున లోటు!

న్యూఢిల్లీ, మార్చి 1: 1974—75 సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌లో ప్రతి రూపాయలోను పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 45 పైసలు, బుణాలు మొదలయిన వాటి వల్ల వసూళ్లు 50 పైసల వంతున ఉన్నది.

లోటు రూపాయికి పైస వంతున ఉన్నది. ఇందులో ఎక్సైజు వల్ల 26 పైసలు, కస్టమ్స్ వల్ల 11 పైసలు, ఆదాయం, కంపెనీల పన్నుల వల్ల 10 పైసలు, యితర పన్నుల వల్ల రెండు పైసలు ఆదాయం వస్తుంది. అప్పుల చెల్లింపు 12 పైసల వంతున ఉన్నది. వడ్డీ వసూళ్లు 10 పైసలు. చిన్న పొదుపు మొత్తాలు, ప్రావిడెంట్ ఫండ్ వల్ల 5 పైసలు. బయటి బుణాలు, మార్కెట్ బుణాలవల్ల ఆరేసి పైసలు మిగిలినవి 11 పైసల వంతున ఉన్నాయి.

కు దు శ్రీ ఆర్. సింగ్ వ్యాఖ్యానిస్తూ, వాస్తవ దృష్టితో రూపొందించిన బడ్జెట్ అన్నారు. అయితే ఎగుమతుల అభివృద్ధికి నేరుగా ప్రోత్సాహం ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేకపోవడం విచారకరమన్నారు.

ప్రత్యక్ష పన్నుల్లో రాయితీలు

న్యూఢిల్లీ, మార్చి 1: ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నిన్న పార్లమెంటుకు 1974—75 సంవత్సరపు బడ్జెట్‌ను సమర్పిస్తూ, 186 కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నులను ప్రతిపాదించారు. బడ్జెట్‌లోని 311 కోట్ల రూపాయల లోటు దీనివల్ల 125 కోట్ల రూపాయలకు తగ్గింది.

అదనపు పన్నులవల్ల వచ్చే రాబడిలో ఎక్సైజు సుంకాలవల్ల 1974—75 లో 191.97 కోట్ల రూపాయల నికరాదాయం వుంటుంది. ఇందులో 25.92 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు, 166.05 కోట్ల రూపాయలు కేంద్రానికి లభిస్తాయి.

కస్టంస్, కేంద్ర ఎక్సైజు సుంకాలు కలిపి కేంద్రానికి పూర్తి సంవత్సరంలో 186.10 కోట్ల రూపాయల రాబడి వుంటుంది.

ప్రత్యక్ష పన్నులలో చేసిన మార్పులవల్ల రానున్న ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయాలు ప్రభావితంకావు. 1975—76 లో వాటివల్ల 14.5 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది.

ప్రత్యక్ష పన్నులు

ప్రత్యక్ష పన్నుల విచారణా సంఘం సిఫార్సులను ప్రభుత్వం కొద్దిపాటి సవరణలతో ఆమోదించిందని ఆర్థిక మంత్రి తెలిపారు. దీని ఫలితంగా వ్యక్తిగత ఆదాయాలకు సంబంధించి అన్ని స్థాయిలలో పన్నులు తగ్గించబడ్డాయి. ఆరువేల రూపాయలకు మించని ఆదాయంగల వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు ఆదాయపు పన్ను చెల్లించనవసరంలేదు. 70 వేల రూపాయలకు మించిన ఆదాయం వచ్చేటానికి 70 శాతం ఆదాయపు పన్ను చెల్లించవలసి వుంటుంది.

వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలకు సంబంధించి సంపద పన్ను రేట్లు పెంచబడుతున్నాయి. 5 లక్షల రూపాయల నికర సంపదగల వ్యక్తులు, లక్ష రూపాయల విలువకు మించి నికర సంపదగల వ్యక్తులు లేదా హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో నికర సంపద విలువ 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలలోపు వరకు వున్నప్పుడు చెల్లించవలసిన పన్నును 2 శాతం నుంచి 3 శాతంకు పెంచారు. 10 లక్షల నుంచి 15 లక్షల రూపాయలలోపు విలువయిన ఆస్తిగలవారు చెల్లించవలసిన పన్నును 3 శాతం నుంచి 4 శాతంకు పెంచారు. లక్ష రూపాయలకు మించిన నికర సంపదగల కనీసం ఒక సభ్యుడుగల హిందూ అవిభక్త కుటుంబాలు చెల్లించవలసిన పన్ను తొలి ఆంచెను (రు 5 లక్షల వరకు) 2 శాతం నుంచి 3 శాతంకు, తర్వాత ఆంచెను (రు. 10 లక్షల వరకు) మూడు శాతం నుంచి 4 శాతంకు పెంచారు.

కొత్త ఆదాయపు పన్నురేట్లు ఈ క్రింది విధంగా వుంటాయి.

6001 రూపాయలనుంచి 10 వేల రూపాయలవరకు 12 శాతం. 10001 రూపాయలనుంచి 15 వేల రూపాయలవరకు 15 శాతం. 15001 రూపాయలనుంచి 25 వేల రూపాయల వరకు 20 శాతం 25001రూపాయలనుంచి 30వేలరూపాయల వరకు 40 శాతం 30001 రూపాయల నుంచి 50 వేల రూపాయలవరకు 50 శాతం. 50001 రూపాయలనుంచి 70 వేల రూపాయలవరకు అరవై శాతం.

70 వేల రూపాయలకు మించిన సాలుసరి ఆదాయంపై ప్రాతిపదిక పన్ను 70 శాతం. ఈ పన్నునిచ్చింటిపైన పదిశాతం సర్చార్జి వుంటుంది.

వివిధ ఆదాయవర్గాలకు లభించే సాలుసరి పన్నుల రాయితీ 22 రూపాయల నుంచి 187197 రూపాయల వరకువుంటుంది.

ఇప్పుడు ఆదాయపు పన్నునుంచి మినహాయించబడ్డ ఆరువేలవరకు ఆదాయంగలవారికి సాధినా 110 రూపాయలమేరకు రాయితీ లభిస్తుంది. కాగా పదివేల రూపాయల దశలో వున్నవారికి అందరికన్నా తక్కువ. రాయితీ—సాలుకు 22 రూపాయలు— లభిస్తుంది.

7500 రూపాయలు 12500 రూపాయల ఆదాయ దశలోవున్నవారికి 77 రూపాయల రాయితీ లభిస్తుంది. 15 వేల రూపాయల దశలో వున్నవారికి 132 రూపాయలు, 20 వేల రూపాయల దశలోని వారికి 422 రూపాయలు, 25 వేల రూపాయల దశలో వారికి 497 రూపాయలు, 40 వేల రూపాయల దశలో వారికి 847 రూపాయలు, 50 వేల రూపాయల దశలో వారికి 2547 రూపాయలు, 70 వేల రూపాయల దశలో వారికి 3997 రూపాయలు, 80 వేల రూపాయల దశలోవారికి 4347 రూపాయలు, 90 వేల రూపాయల దశలో వారికి 5272 రూపాయలు, లక్షరూపాయల దశలో వారికి 6197 రూపాయలు రాయితీగా లభిస్తాయి.

కేవలం జీతాల ఆదాయం మాత్రమే గల వారికి డబ్బు చెల్లించడం ద్వారా గాక యితర విధాలుగా లభించే ప్రయోజనాలను మినహాయించి, కొన్ని షరతులకు లోబడి, 18 వేల రూపాయలలోపు సాలుసరి ఆదాయం ఉన్నప్పుడు వారు స్వయందండం రిటర్న్‌లు పంపనవసరములేదు. ఈ రాయితీ 1975 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది. అంటే 1975—76 సంవత్సరం. (1974—75 ఆర్థిక సంవత్సరం)కు యిది వర్తిస్తుంది.

చట్టబద్ధమైన కార్పొరేషనులు, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులకు లభించే గ్రాట్యుయిటీలపై పన్ను విషయంలో రాయితీ పరిమితి 15 నెలల జీతం లేదా 24 వేల రూపాయలనుంచి 20 మాసాల జీతం లేదా 30 వేల రూపాయలకు (ఏది తక్కువయితే అది) పెంచడం జరిగింది. జీతం అంటే కరువుభత్యము కూడా అందులో చేరి ఉంటుంది. యితర భత్యాలు సదరాపాయాలు అందులో చేరవని స్పష్టం చేయాలని సంకల్పించబడింది.

పుస్తకాలు, పత్రికలు, వృత్తి పనుల్లు, రాకపోకల ఖర్చుల విషయంలో న్యాయంగా యిచ్చే మినహాయింపుల పద్ధతిని సూక్ష్మీకరించారు. పదివేల రూపాయల వరకు జీతం పొందేవారికి 20 శాతం, అపైన పది శాతం, 3500 రూపాయల గరిష్ట పరిమితికి లోబడి, ఈ అన్నింటికింద మినహాయింపు యివ్వాలని సంకల్పించబడింది.

కర్తవ్య నిర్వహణకు గాను యజమాని నుంచి కారు, స్కూటరు, మోటారు సైకిలు, స్కూటరు, లేదా మోపెడ్ పొందిన ఉద్యోగి, లేదా కంపెనీ కార్లలో ఒక దానిని లేదా పెక్కింటిని ఉపయోగించుకోడానికి అనుమతించబడిన ఉద్యోగికి యిచ్చే మినహాయింపు వెయ్యి రూపాయలు మాత్రమే.

సంపదపన్ను శాసనం క్రింద ప్రస్తుతం లభించేకొన్ని రాయితీలను క్రమబద్ధం చేయడం జరిగింది. వ్యవసాయ క్షేత్రాలకు విడిగా యిచ్చే రాయితీ ఉపసంహరించబడింది. వ్యవసాయక భూములు ప్రత్యేకించి పేర్కొనబడే ఆస్తులకు సంబంధించి యిచ్చే మొత్తం రాయితీ 1,50 వేల రూపాయలకు పరిమితం కాగల విధంగా వ్యవసాయ భూముల విషయంలో యిచ్చే రాయితీని ప్రత్యేకించి పేర్కొనబడే ఆస్తుల విషయంలో యిచ్చే రాయితీని కలపడం జరుగుతుంది. సంపద పన్ను శాసనంలో జరిపే మార్పుల వల్ల పూర్తి సంవత్సరంలో 9.5 కోట్ల రూపాయల రాబడి వుంటుంది. ఇది 1975—76 సంవత్సరంలో వస్తుంది.

జీతాలపై ఆదాయపు పన్ను చెల్లించేవారి విషయంలో ప్రయాణాలు, పుస్తకాలు, వృత్తి పన్నులు, కర్తవ్య నిర్వహణకు జరిగే ఖర్చు విషయంలో విడివిడిగా ఇచ్చే లక్షింపుల స్థానే 3500 రూపాయల గరిష్ట స్థిర తగ్గింపును ప్రవేశపెట్టాలని ప్రతిపాదించబడింది.

1972 గ్రాడ్యుయిటీ శాసనం క్రింద రిటైరయ్యే వారికి యిచ్చే గ్రాట్యుయిటీని ఆదాయం పన్ను నుంచి పూర్తిగా మినహాయించడం జరిగింది.

పరోక్ష పన్నులు

నాటుసారాకు, సిగరెట్‌లు, ధూమపాన మిశ్రమాలు, ప్లైవుడ్, సిమెంట్‌లపై పది శాతం అనుబంధ సుంకం, రంగులు, డ్రస్‌లు, రబ్బరు ఉత్పత్తులు, ప్లాస్టిక్‌లపై సుంకంపై 20 శాతం అనుబంధ సుంకం పెనీయాలు, గ్లిసరిన్, అలంకరణసామగ్రిపై సుంకంపై 50 శాతం అనుబంధం సుంకం విధిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. వీటివల్ల ఒక సంవత్సరంలో 62.38 కోట్ల రూపాయలు రాబడి రాగలదని భావించబడుతున్నది.

పెట్రోలియం వస్తువులపై పన్నులవల్ల ప్రభుత్వానికి రు. 22.48 కోట్ల అదనపు రాబడి లభించగలదని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

విలాస వస్తువులపై సుంకాలు హెచ్చింపు

రిఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండిషనర్లు, వీటికి సంబంధించిన విడిభాగాలపై ప్రస్తుతం వున్న పన్నుల రేట్లు ఈ బడ్జెటులో పెంచారు.

టి. వి. సెట్లపై సుంకాన్ని 10 నుంచి 20 శాతంవరకు పెంచారు. లాంగ్‌పే రికార్డులను కూడా సుంకాల జాబితాలో చేర్చారు.

వస్త్రాలు

మేలరకం, ఎంబ్రయిడరీలో ఉత్తమ స్థాయికి చెందిన వస్త్రాలపై సుంకాలు పెంచారు. పెర్సిరైజింగ్, ప్రింక్ ప్రూఫింగ్, శాన్‌ఫోరైజింగ్ రకాలకు చెందినవి వీటిలో చేరి వున్నవి. నూలు విషయంలో ఎక్కువ సంబర్లు గల వాటిపై సుంకాలు పెంచారు. పాలిస్టరు నూలు వస్త్రాలపై ఇంతవరకు రెండురకాల సుంకాలు అమలులోవున్నవి. ఇకనుంచి కిలోగ్రాముకు రు. 40 చొప్పున విధిస్తారు.

టూత్‌పేస్టులు, ఎలక్ట్రికల్ స్టాంపింగులు, టేపురికార్డులు, ఫొటోగ్రాఫిక్ పేపరు మరియు ఫిల్మ్‌లపై సుంకాలు విధించారు.

కస్టమ్స్ సుంకాలు ఇప్పటివరకు మూడు రకాలుగా 5,10, 20 శాతంల చొప్పున అమలులో వున్నవి, ఇప్పుడు కొత్తగా 15 శాతంగల సుంకం చేర్చబడింది.

మత్తుపానీయాలు

సంపన్నులు వినియోగించే విస్కీ, బ్రాందీ, జిన్, తదితర మత్తుపానీయాలపై సుంకాలు మరింతగా పెంచారు. వీటిపై మరుపులకుసుంకం అంతవరకు రీటరుకు రు. 60 వుండగా ఇకనుంచి రు. 80 కి పెరుగుతుంది.

పోస్టల్ రేట్లు

పోస్టుకార్డు ధర 15 పైసలుగా నిర్ణయించారు. ఇన్‌లాండ్ కవరు 20 పైసలు 15 గ్రాముల బరువువుండే ఉత్తరాలపై 25 పైసలు వసూలు చేస్తారు. రిజిస్ట్రేషన్ రుసుం రూపాయినుంచి 125 పైసలకు, పార్సిల్‌రేటు ప్రతి 400 గ్రాములకు రూపాయి, ప్రతి 500 గ్రాములకు 150 చొప్పున వసూలు చేస్తారు.

8 మాటలకు, అంతకు లోపుగావుండే మామూలు టెలిగ్రామ్ ఛార్జీ 150 పైసలకు పెంచారు. ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాము ఛార్జీ మూడు రూపాయలకు పెంచారు. ఆదనపుమాటలకు ప్రస్తుత రేటు పెంచలేదు.

టెలిఫోన్ సంబంధాలపై సుంకం పెంచారు. ఉచితంగా చేసే టెలిఫోన్ పిలుపుల సంఖ్యను 250 నుంచి 300 కు పెంచారు. దీని తర్వాత ప్రతి పిలుపునకు ఛార్జీ 20 నుంచి 25 పైసలకు పెంచారు.

ట్రంక్‌కాల్ రేట్ల పద్ధతి క్రమబద్ధం చేయబడింది. పందనుంచి 1300 కిలోమీటర్ల మధ్య ట్రంక్‌కాల్ ఛార్జీలు పెంచబడినవి. ప్రతి 20 కిలోమీటర్లకు 25 పైసలు వుంటుంది. ఈ మార్పులవల్ల అదనపు రాబడి రు. 57.08 కోట్లు వుంటుంది.

ఫైనాన్సు బిల్లు పార్లమెంటులో ఆమోదించబడిన తర్వాత ప్రభుత్వం ప్రకటించే తేదీ నుంచి కొత్త మార్పులు అమలులోకివస్తాయి.

1974—75 ఆర్థిక సంవత్సరంలో దీనివల్ల రు. 42.80 కోట్ల రాబడి వస్తుంది.

800 ఇండ్లు నిర్మూలన: యూసఫ్‌గూడాలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1: అనుమతి లేకుండా కట్టిన వాటిని తొలగించే కార్యక్రమంలో యూసుఫ్‌గూడాలో గల 800 ఇండ్లను మునిసిపల్ కార్పొరేషన్‌వారు పడగొట్టారు. అనుమతి లేకుండా కట్టినవాటిని, ఆక్రమణలను తొలగించాలని కార్పొరేషన్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అనుమతి లేకుండా రెండు వేల గృహాలు కట్టినట్లు తెలుస్తున్నది. కొందరు కోర్టులకు వెళ్లినట్టే ఉత్తర్వులు తెచ్చారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 1: బడ్జెట్ ప్రతిపాదనలలో మంచి చెడులు కనిపించాయని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి. వి. శ్రీనివాసస్వామి చెప్పారు. ఇన్‌కమ్‌టాక్సు రాయితీలు పార్శ్వదాయుకావడానికి పేర్కొన్నారు. పరిపాలనా వ్యయం ఎక్కువగా ఉందన్న అభిప్రాయం వ్యక్తపరిచారు.

సమాఖ్య అధ్యక్షులుగా ఉన్న శ్రీ ఆర్. డి. షా వ్యాఖ్యానిస్తూ గట్టిగానే పన్నులు విధించారన్నారు. ప్రత్యక్ష పన్నుల విచారణ సంఘం సిఫారసుం ఆమోదించడం హర్షదాయకమన్నారు.

—:o:—

పార్లమెంటు సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాదు, మార్చి 1: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మార్చి నాలుగవ తేదీన ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులను ఒకచోట కలుసుకుంటారు. కృష్ణా నదీజలాల తగాదాలో బచవత్ సంఘం యిచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను తీర్పులోపేర్కొన బాధకాలనుచివరిస్తారు.

తెలంగాణా ప్రజా సమితి కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, మార్చి 1: తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం మార్చి 10వ తేది సాయంత్రం మూడు గంటలకు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమవుతుంది. శ్రీ వెంగళరావు మంత్రివర్గం ఏర్పాటయినప్పటినుంచి రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తారు. శాసనసభ ఉప ఎన్నికల కూడా చర్చిస్తారు. ధరలు పెరుగుదల, నిరుద్యోగ పరిస్థితి కూడా పరిశీలించి ప్రజాస్వామిక పద్ధతులలో అహింసాపూర్వక కార్యక్రమాన్ని రూపొందించే విషయం కూడా చర్చిస్తారు.

—:o:—

రాజమండ్రి స్టేట్ బ్యాంకులో టెల్లర్ పిష్టమ్

రాజమండ్రి, మార్చి 1: ఇక్కడి స్టేట్ బ్యాంకులో టెల్లర్ విధానానికి శ్రీ అవసరాల రామారావు నేడు ప్రారంభోత్సవము గావించారు. సబ్—కలెక్టరు శ్రీ బి. నిరంజనరావు అధ్యక్షతవహించారు. శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి బ్యాంకర్స్ క్లియరింగ్ పాలసుకు ప్రారంభోత్సవము గావించారు.

బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ ఎన్. మధుర్‌బాబు స్వాగతం పలికారు. శ్రీ సదాశివగుప్తా వందనసమర్పణ చేశారు. (వ్య.వి.)

కలెక్టర్లకు ముఖ్యమంత్రి సలహా

(1వ పేజీ తరువాయి)

మీ విధులు మీరు నిర్వహించాలి.

ఇక గ్రామాధికారుల నడవడిచూస్తే మరింత బాధగా ఉంటుంది. వారి మనస్తత్వం బంక మారలేదు. రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కనపడనే కనపడరు. ఏరు ఏమి చేస్తూ ఉంటారో తెలియదు. ఈ విషయాలను కలెక్టరులు గమనిస్తూ ఉండాలి. మీరు ప్రజలకు న్యాయం చేయండి. అలాచేస్తే మీకు ఏరకమైన జోక్యం అనధికారులనుండి రాకుండా చూచే బాధ్యతనాది.

ఎరువుల బ్లాక్‌మార్కెట్

ఎరువుల బ్లాక్‌మార్కెటింగ్ అన్నిస్థాయిలలో విపరీతంగా జరుగుతున్నది. మిర్యాలగూడ పంచాయితీ సమితి అధ్యక్షునిపై ఆరోపణలు ఉన్నాయి. కలెక్టరు వెంటనే విచారణ జరిపి బాధ్యులను శిక్షించవలసిఉంది. ఇటువంటి వారిపై కలెక్టరులు ఖచ్చితంగా వ్యవహరించాలి. మీ స్థాయిలో మీరు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయకపోతే చేయకపోండి గాని ప్రభుత్వం కలుగజేసే ఫలితాలు ప్రజలకు దక్కనివ్వండి. ఒక జిల్లాలో ఉన్న ఒక హాస్టలులో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఇటీవల బోర్డింగ్ గ్రాంటు రు. 50 కి పెంచినా హాస్టలువార్డెన్ రు. 40 చొప్పునచే ఇస్తున్నదని ఈ మధ్యను నేను అక్కడ సర్వటించినపుడు తెలిసింది. ఈ విషయాలు మీకు ఎందుకు తెలియవు?

ఎరువుల దుర్వినియోగం కాకుండా చూడడం కేంద్ర ప్రభుత్వం గట్టి విధానం రూపొందించబోతున్నది. జిల్లా కలెక్టరులకే మొత్తం అజ్మాయిషీ అప్పగించబోతున్నాము.

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

కోట్ల రూపాయలలో న్యూఢిల్లీ, మార్చి 1:

	1973—74 బడ్జెట్	1973—74 సవరించబడిన బడ్జెట్	1974—75 బడ్జెట్
రెవెన్యూ ఖాతా ఆదాయం	5,079	5,102	5,641
ఖర్చు	4,778	4,954	5,408
మిగులు	301	148	233
పెట్టుబడి ఖాతా ఆదాయం	2,460	2,686	3,099
ఖర్చు	2,848	3,484	3,457
తరుగు	388	798	358
మొత్తంమీద లోటు	87	650	125

మణిపూర్‌లో పీపుల్స్‌పార్టీ కూటమికి మెజారిటీ

మణిపూర్, మార్చి 1: మణిపూర్ శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో మణిపూర్‌లోపీపుల్స్ పార్టీకి, ఆ పార్టీ పొత్తు పెట్టుకున్న మణిపూర్ హిల్ యూనియన్‌కి నేషనల్ అసెంబ్లీకి మెజారిటీ లభించింది.

శాసన సభకుగల 60 స్థానాలలోను నిన్న రాత్రి 10 గంటలవరకు 58 స్థానాల ఫలితాలు ప్రకటితం కాగా, పై మూడు పార్టీలకు మొత్తం 33స్థానాలు వచ్చాయి. వీటిలో పీపుల్స్ పార్టీకి 19, హిల్‌యూనియన్‌కి 12, నేషనల్ అసెంబ్లీకి 2 స్థానాలు వచ్చాయి.

కాంగ్రెసుకు 12స్థానాలు మాత్రం లభించాయి. కాంగ్రెసుతో ఎన్నికల ఒప్పందం గల సి. పి. ఐ. కి ఆరు స్థానాలు లభించాయి. సోషలిస్టు పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి. అయిదుగురు యిండిపెండెంట్లు గెలిచారు.

నిక్సన్‌కు, సాదత్ ఆహ్వానం

కైరో, మార్చి 1: ఈజిప్టు సందర్శించవలసిందిగా తాను అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను ఆహ్వానించానని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఏడేళ్ల తర్వాత అమెరికా, ఈజిప్టుల మధ్య దౌత్య సంబంధాలు ఇప్పుడు పునరుద్ధరించబడుతున్నవని ఆయన తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ నిన్న కైరోలో చర్చలు జరిపారు.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

55 వ సర్గ

అహోఖలు కృతం కర్మ
దుష్కరం హనుమానుత
అన్యం విషహతే కర్తుం
భీమం రాక్షసమధ్యగే 30

ఎంత ఆశ్చర్యం! అసాధ్యమూ, అసమానమూ అయిన పని చేశాడీహనుమంతుడు. సర్వలోక భయంకరుడైన రావణుని దివ్యభవనానికి ఆర్భాటానికి వీలు కాకుండా నిన్ను పెట్టాడు.

(రావణుని యింటికి చిచ్చు పెట్టడం అంటే గుండెలు తీసిన పని. ఒక్కడు వానరుడు. లోకకంటకుడైన రావణుని గడ్డి పోచగా జమకట్టి వాడి యిల్లు బూడిద పెంట చేశాడు. ఎంత ఆశ్చర్యం. ఇలాటి పని అరుగుతుందని యిటవరకు ఎవ్వరూ కలలోనైనా అనుకోలేదు.)

ప్రవలాయిత రక్షస్త్రీ-
బాలవృద్ధ సమాకులా
జనకోలాహ లాధ్మాత
క్రందతీ వాద్రి కందరైః 31

దగ్ధేయం నగరీ లంకా
సాట్టప్రాకార తోరణా
జానకీ న చదగ్ధేతి
విస్మయోద్భుత సంవనః 32

అగ్నిజ్వాలలకు ఉడుకెత్తి పోవం స్త్రీలూ, బాలురూ, ముసలివాళ్లూ పరుగెత్తి పోతున్నారు. వాళ్ల గోల కొండ గుహల జాలితో ఏడుస్తూన్నాయా అన్నట్టు వినపడుతూంది. చుట్టుగోడలతో, తోరణాలతో, పీటలతో, కోటలతో అంత అంత దగ్ధం అయిపోయింది. సీత మాత్రం అగ్నిమంటల సెగ అయినా తగలక హాయిగా ఉన్నది. అసాధ్యానికి విడదానికీ కూడా ఆశ్చర్యంగా ఉన్నది. శంకాటి సంఘటన యింతకు ముందు ఎక్కడా జరగలేదు.

(వశేషం)

పూజ

శ్రీ గంగాప్రసాద్ ఉపాధ్యాయ గారి వరి 5 నకు పండిత గోపదేవ్‌గారి స్వతంత్రాను వాదం. క్రౌను 12+191 పుటలు. కాలః 2—25, ప్రకాశకులు— ఆర్యమహిళాసమాజము, కూపూడి, గుంటూరు జిల్లా.

పూజ ఎందుకు సం ఏర్పడింది? అది ఎలా జరుపబడాలి? ఇప్పుడు జరుగుతున్న విధానమేమిటి?—అనే విషయాలు ఇందులో పద్యంలో చర్చింప బడినవి. పదకొండు అధ్యాయాల వరిమితి గల యీ గ్రంథంలోమతానికీ పూజకూ గల సంబంధం, పూజలోని విధాలు, ముఖ్యప్రయోజనాలు, పూజ— జీవనం, వైరుధ్యం, ఎవరిని పూజించాలి? దేవతలు వీరపురుషులు, విగ్రహారాధన మహాపురుషులు కొన్ని వాదాలు, యోగం సాధారణ జనులు పూజలో ఉపయోగించే భాష ఆచరణసాధ్యాలైన కొన్ని సలహాలు, కొన్ని ప్రార్థనా మంత్రాలు—ఇందు చర్చింపబడి ఉన్నవి. ముఖ్యంగా విగ్రహారాధన కూడదనే అభిప్రాయంతో మూలకరచన, అనువాదం జరిగినట్లు తెలుస్తున్నది. "వాస్తవమన విగ్రహారాధకుల మానసిక స్థితిని తెలుపడంచేసి అంధకారమున నొక వస్తువు నస్పష్టంచుటలు యనవగును. అతడు చెడకి చెడకి చెడకుటతనే తృప్తి పడును. అతని యభిలాషలు ముందుకు పోజాలవు. అతడు అంధకారమున నున్నాడు. అందకారమునే యుండుగోరును. అతడు ప్రకాశము నభిలషించుడు" (పుట 118) అని చెప్పడంవల్ల విగ్రహారాధకులందరూ అజ్ఞులని రచయితల అభిప్రాయమని స్పష్టంగా తెలుస్తున్నది. దాని విగ్రహారాధనను సమర్థించేవారికి స్వామి వివేకానందులు ఇచ్చిన జవాబు, ప్రత్యక్షంగా చూచిన దృష్టాంతం విగ్రహారాధకులు అజ్ఞులనుకోడానికి వాలా విరుద్ధం. రూపం లేని దేవుడు అంతటా వ్యాపించి, అన్నిరూపాలా ధరిస్తాడని అర్థవాక్యం. దేవునికి రూపం లేదని చెప్పి

ప్రభుత్వ సంగీత & నృత్య కళాశాల, హైదరాబాద్ & సికింద్రాబాద్

సంగీత & నృత్య నాల్గవ ఉత్సవము

1974 మార్చి 5వ తేదీనుండి 1974 మార్చి 10వ తేదీ వరకు

రవీంద్ర భారతి హైదరాబాద్ నందు జరుపబడును.

కార్యక్రమము:

